

నేటి పీజీ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పిజి నాల్గవ సెమిస్టర్ పరీక్ష యస్వీయూ వివిధ దూరవిద్యా కేంద్రాల ద్వారా వివిధ పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తోంది. అయితే సోమవారం బంద్‌కు టిడిపి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఒక్కరోజు మాత్రం రద్దు చేస్తున్నట్లు ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహ్మద్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. రద్దు చేసిన పరీక్షను పరీక్షల షెడ్యూల్ పూర్తయిన చివరి రోజు అంటే చివరి పరీక్ష తరువాత రోజు జరుపుతామని వెల్లడించారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

టిడిపి సామూహిక నిరాహార దీక్షలు

- అడ్డుకున్న పోలీసులు
- పార్టీ కార్యాలయంలోనే దీక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చిత్తూరులో రెండవ రోజు కూడా ఆందోళనలు పోటెత్తాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని, నల్ల కండువాలు ధరించి నిరసనలు తెలియజేశారు. నియోజకవర్గ కేంద్రాలలో జరిగిన నిరాహార దీక్షా శిబిరాల్లో భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. తొలిత నిరాహార దీక్షలకు అనుమతించిన పోలీసులు ఉదయానికల్లా మాట మార్చారు. నిరాహార దీక్షలకు అనుమతి లేదని నిరాహార దీక్షలు చేయడానికి వీలులేదని హుకుం జారీ చేశారు. దీంతో నియోజకవర్గాలలో నాయకుల ఇంటి వద్దనే నిరాహార దీక్షలు జరిగాయి. తొలుత చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు చేయాలని భావించి పోలీసు అనుమతి తీసుకున్నారు. చివరి నిమిషంలో పోలీసులు అడ్డు చెప్పడంతో దీక్షా శిబిరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు మారింది. అలాగే పలమనేరు నియోజక వర్గానికి చెందిన నాయకులందరూ పలమనేరు క్లాక్ టవర్ దగ్గర శిబిరం ఏర్పాటు చేశారు. పోలీసులు ఆ శిబిరాన్ని గిరించడంతో మాజీ ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి ఇంటి దగ్గర నిరాహార దీక్షలను చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి సతీమణి రేణుక రెడ్డిని ముందస్తుగా పోలీసులు హౌస్‌అరెస్టు చేశారు. అలాగే కుప్పంలో కూడా నిరాహారదీక్ష శిబిరాన్ని పోలీసులు ఉదయం తొలగించారు. దీంతో పోలీసులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు గొడవ జరిగింది. ఈ గొడవలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సామూహిక నిరాహార దీక్షలకు పూనుకున్నారు. వారు మాట్లాడుతూ ఉద్దేశం పోరకంగా రాజకీయ కుట్రతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబును అవినీతి కేసులో ఇరికించాలని చూస్తోందని అన్నారు.

కుప్పం: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం ఎదుట నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నాలుగు మండలాల్లోని నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.



కుప్పంలో..


పలమనేరులో..

గౌడ, ఆర్‌బిసి కుట్టి, సోమశేఖర్ గౌడ, నాగరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: మండలంలోనినెల్లేపల్లిమిట్టలో జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరాహారదీక్షను విజయవంతగా చేపట్టారు. కానీ మండల కేంద్రంలో మాత్రం దీక్షను చేయనీకుండా పోలుసులు అడ్డుకున్నారు. అంతేకాకుండా మండంలంలోని ముగ్గురు టిడిపి ముఖ్య నాయకులైన బాలగంగనపల్లిలో మాజీ సర్పంచ్ దేవరాజులు, టీడీపీ మండల అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరంలను హౌస్‌అరెస్ట్ చేశారు. టీడీపీ నేతలు వెంకటేష్ యాదవ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్రే..
బిసివై పార్టీ వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్

చిత్తూరుఅర్బన్: చంద్రబాబు అరెస్ట్ రాజకీయకుట్రలో భాగమేనని బిసివై (భారత చైతన్యయువజన పార్టీ) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబును కలవడానికి వచ్చిన ఆయన తొలుత పిసిఆర్ కూడలి వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముద్దాయిగా సిబిసిఐడి పేర్కొనడం వెనుక రాజకీయకుట్ర దాగి ఉందన్నారు. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జి సీటులో పేరు లేకుండా గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా సిబిసిఐడి చంద్రబాబును ఎలా అరెస్టు చేస్తుందని సూటిగా ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతోనే వ్యవస్థను అధికారులను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని తెలిపారు. రాష్ట్రంలో అతి పెద్ద స్కాన్ చేసిన వ్యక్తులలో సీఎం జగన్ ఏ2 ముద్దాయి అని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏ1 ముద్దాయి అని ఎద్దేవా చేశారు.


నగరిలో..

పలమనేరు: నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక నిరాహార దీక్షను తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో రిలే నిరాహార దీక్షలకు పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ పట్టణంలోని ఎటిఎం సర్కిల్ వద్ద రిలే దీక్షలకు అనుమతి లేదని పోలీసుల ఆంక్షలు విధించారు. దీంతో పార్టీ కార్యాలయం వద్దే నిరసన తెలియజేసుకోవాలని పోలీసులు సూచనలు చేయడంతో పార్టీ కార్యాలయం వద్ద సామూహిక నిరసన దీక్షలు చేపట్టారు. మాజీ ఏఎంసి ఛైర్మన్ రామచంద్ర నాయుడు, సీనియర్ నాయకులు ఆర్‌వి.బాలాజీప, కిషోర్


చిత్తూరులో..

పోలీసుల పహారాలో బంగారుపాళ్యం..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఏసీబీ కోర్టు 14రోజుల రిమాండ్ విధించడంతో బంగారుపాల్యాం మండల కేంద్రం ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారింది. బంగారుపాళ్యం సీఐ నాగరాజరావు ఆధ్వర్యంలో బంగారుపాళ్యం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో సాయుధ బలగాలతో పహారా కాస్తున్నారు. చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలను ఏర్పాటు చేశారు. పోలీసులు భారీఎత్తున ఆయుధాలతో పహారా కాస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.


బంగారుపాళ్యంలో పోలీసులు

చట్టానికి ఎవరూ అతీతులు కాదు: మంత్రి రోజా

నగరి: చట్టానికి ఎవరూ అతీతులు కాదని మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఆదివారం ఎసీబీ కోర్టులో జరిగిన విచారణలో చంద్రబాబు నాయుడును రిమాండ్ కు తరలించడంతో న్యాయం గెలిచిందంటూ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె బపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టానికి చంద్రబాబు నాయుడు అతీతుడు కాదని ఆయనేమి పై నుంచి దిగిరాలేదన్నారు. అందరికీ చట్టం ఒకటే అన్నారు. తప్పుచేస్తే చంద్రబాబు నాయుడైనా తప్పించుకోలేడన్న ఒక మంచి సందేశం ప్రజల్లోకి వెళ్లిందన్నారు. ఈ కుంభకోణంలో ఎవరున్నా అది అచ్చెంనాయుడైనా, లోకేష్టైనా పవన్ కళ్యాణ్ అయినా రోజులు లెక్కపెట్టుకోవాల్సిందే అన్నారు. తప్పులన్నీ వారు చేసి మాపై బురదజల్లుతున్నారన్న నిజం నేడు ప్రజలకు అర్థమైందన్నారు. జగనన్నను రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని, మొలకలోనే తుంచేయాలని చంద్రబాబు చేయని ప్రయత్నం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యం

నగర కమిషనర్ అరుణ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వర్షాకాలం నేపథ్యంలో నగరంలో సీజనల్ వ్యాధులు, ప్రమాదకర డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలను నియంత్రించడమే లక్ష్యంగా ప్రతి ఇంటిలో దోమల నివారణ మందులు పిచికారి చేస్తున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు 18వ వార్డు పరిధిలో ఇంటింటా సైఫ్రొతిన్ మందు పిచికారి కార్యక్రమాన్ని కమిషనర్, డిప్యూటీమేయర్ ఆర్.చంద్రశేఖర్ ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా 13,500 గహాలకు సైఫ్రొతిన్ దోమల నివారణ మందును పిచికారి చేసినట్లు వివరించారు. మూడు రోజులపాటు చేపట్టనున్న ఈకార్యక్రమంలో నగరంలోని 54వేల గహాల వద్ద దోమల నియంత్రణ కోసం సైఫ్రొతిన్ మందును పిచికారి చేయనున్నట్లు వివరించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని నగరపాలక సంస్థ సీజనల్ వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నగరపాలక చేస్తున్న చర్యలకు తోడు ప్రజలు తమ గహాల వద్ద పరిశుభ్రతను మెరుగుపరుచుకొని, ఆరోగ్యం కోసం తగినచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా 18వ వార్డు పరిధిలో పగడమానవీధి, బ్రాహ్మణవీధి, రాఘవేంద్రకాలనీ ప్రాంతాల్లో సైఫ్రొతిన్ మందులు పిచికారి చేయడంతో పాటు, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

'అపోలో'లో అధ్యాపకుల వర్క్ షాప్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ వారి అధ్యక్షతన అపోలో నర్సింగ్ కాలేజ్‌లో జిల్లాలోని చిన్నపిల్లల వైద్యనిపుణులు, నర్సింగ్ ఆఫీసర్లు, నర్సింగ్ అధ్యాపకులు వర్క్‌షాప్ నిర్వహించారు. డాక్టర్ రాజేష్ ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ ముఖ్య వక్తగా మరియు రిసోర్స్ పర్సన్ గా కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలని ఎలా గుర్తించడం, వాటిని ఎలా నయం చేయాలో వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు, నర్సింగ్ అధికారులు, నర్సింగ్ అధ్యాపకులు తెలియచేశారు. అలాగే శిశు మరణాలను తగ్గించడానికి తమ వంతు కషిని అందిస్తామని తెలిపారు. కోవిడ్ తర్వాత మన రాష్ట్రంలో మొదటిసారి జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమానికి అపోలో నర్సింగ్ కాలేజ్ వేదిక కావడం ఇందులో నర్సింగ్ అధ్యాపక బందం అందరూ శిక్షణ పొందటం తమకెంతో గర్వకారణమని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి తెలియచేశారు.

తూకంలో కచ్చితత్వం పాటించాలి

జిల్లా తూనికల కొలతల అధికారి మల్లికార్జున్



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: తూకంలో కచ్చితత్వం పాటించాలని జిల్లా తూనికల కొలతల అధికారి మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మండలంలోని నిత్యావసర సరుకుల పంపిణీలో ఉపయోగిస్తున్న తూనికలను వార్షిక తనిఖీలు భాగంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్‌డీలర్ల వద్ద గల తూనికల కొలతల సామగ్రిలను పరిశీలించడం జరిగిందని, కచ్చితమైన తూనికలతో లబ్ధిదారులకు అందించే ఉద్దేశంతో తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. మండలంలోని అన్ని రేషన్ దుకాణదారులు కొలతల తనిఖీలకు చేపట్టడం జరిగిందన్నారు. సిబ్బంది పురుషోత్తం, గురుప్రసాద్, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. రుణమాఫీపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. సిఐటియూ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడులు పెరిగి, గిట్టుబాటు ధరలు లేక, అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం 40 మంది కార్పొరేట్లకు రూ. 14 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం, 13 కోట్ల మంది రైతులకు నాలుగు లక్షల కోట్ల రూపాయల రుణాన్ని ఎందుకు మాఫీ చేయరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా రైతులు అనేక సంక్షోభాల్లో కూరుపోయారనీ, వ్యవసాయ రంగాన్ని గట్టున పడేయడానికి రైతు రుణమాఫీ పథకం ఒక్కటే ఆధారమని తెలిపారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతు రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్, ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు హేమలత, అల్లెయ్య, జోగి శివకుమార్, ధనుంజయలు, బత్తెమ్మ ,వరలక్ష్మి, శంకరయ్య, ముని శంకర్, బత్తెయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతుసంఘం జిల్లాస్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ..

సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులతో విద్యావ్యాపారం

ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను



ప్రజాశక్తి - క్యాంపస్ (ఎస్వీయూ): యూనివర్సిటీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నెలవారీ జీతాలకూ చాలకపోవడంతో దేశవ్యాప్తంగా రెగ్యులర్ సీట్లతో పాటు, సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లు తీసుకొచ్చి ఉన్నత విద్యను అంగట్లో సరుకులా అమ్మేందుకు నూతన జాతీయ విద్యా విధానం అవకాశం ఇచ్చిందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా వ్యాపారం లాభసాటిగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీ అధ్యాపక పోస్టుల రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దు చేసేలా ఈ కన్వెన్షన్ ద్వారా భవిష్యత్ కార్యాచరణకు ఆయా యూనివర్సిటీల నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎస్వీయూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న యూనివర్సిటీల రాష్ట్ర కన్వెన్షన్‌కు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతికి నమూనాలుగా ఉండాల్సిన విశ్వ విద్యాలయాలు, పరిశోధనలకు ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడంతో తిరోగమన దశలో ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ పరిస్థితులపై చర్చించకుండా దేశం పేరుపై రగడ సృష్టిస్తూ రాజకీయ లబ్దిపొందే ప్రయత్నం చేస్తోందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని హరించేలా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులను రేషనలైజేషన్ చేస్తున్నారని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోనూ అనేక రకాలైన కోర్సులను ఇతర కోర్సుల్లో విలీనం చేయడం, లేదా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లోకి ఆ కోర్సులను మార్పు చేయడం విశ్వ విద్యాలయాల ప్రగతికి గొడ్డలిపెట్టు వంటిదని అన్నారు. దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల సమస్యలపై కార్యాచరణ కు కేరళ వేదికడి సెప్టెంబర్ 25,26, 27 తేదీ లలో దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల విద్యార్థుల కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్, కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మాధవ్, కిరణ్, జిల్లా నాయకులు రవి, అక్బర్, అశోక్, ఎం.ఆర్. నాయక్, పథ్వి, సునీల్ వివిధ యూనివర్సిటీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి తరానికి గౌరిపెద్ది పాండిత్యం అవసరం : టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: గౌరి పెద్ది రామసుబ్బ శర్మ పాండిత్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి తరానికి ఎంతో ఉందని టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. గౌరి పెద్ది రామసుబ్బ శర్మ 101వ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ అన్నమాచార్య కళామందిరంలో జరిగిన సభకు ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కరుణాకర రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన సాహితీ సజన చేసిన ప్రముఖులలో గౌరి పెద్ది ఒకరని అన్నారు. తమ చిన్న తనంలో తెలుసుకున్న సాహితీ విషయాలను తలచుకుని నేటి తరం వారిని చూసి బాధపడటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. అన్నమాచార్య కళామందిరం, త్యాగరాజమందిరం తిరుపతి లో గొప్ప సాహితీ వేదికలుగా నిలిచాయన్నారు. నేటి కాలంలో సాహిత్య పుస్తకాలు చదివే అలవాటు తగ్గి పోయిందని, ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ నవచండీ సంప్రదాయం- వైదికత, పమిడి కాల్వ మధుసూధన్ గౌరిపెద్ది వారి సాహిత్య సంవీక్షణం, డాక్టర్ నాగరాజ్య లక్ష్మి గౌరి పెద్దివారి పాండిత్యం-అవధాన పద్య సౌరభం అంశాలపై ఉపన్యసించారు. గౌరి పెద్ది కుమారులు శంకర భగవాన్ పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ సభకు అధ్యక్షత వహించారు.



సిఐడి కాదది.. జెపిఎస్..! : సిపిఐ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినది సిఐడి కాదని, జెపిఎస్ (జగన్ ప్రైవేట్ సైన్యం) అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. పిచ్చి పరాకాష్టకు చేరినపుడే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడతారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అఖిలపక్ష పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. తిరుపతి బైరాగిపట్టెడలోని కార్యాలయంలో రాష్ట్ర నేతలు హరినాథ్‌రెడ్డి, రామానాయుడుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సాక్షాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర విచారణ సంస్థగా ఉండాల్సిన సిఐడి పోలీసు విభాగం పూర్తిగా జగన్ ప్రైవేట్ సైన్యంగా మారిందా? అనే అనుమానం వస్తోందన్నారు. రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలనా పోకడలు, ప్రజాకంఠక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. ఈ మీడియా సమావేశం లో సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా నాయకులు చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
'బీకాం కంప్యూటర్స్' మంజూరు

ప్రజాశక్తి - వెదురుకుప్పం: స్థానిక డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 -2024 సంవత్సరంకు గాను బీకాం కంప్యూటర్స్ కోర్సు ప్రభుత్వం మంజూరు చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు 11.9.23వ తేదీ నుంచి బీకాం కంప్యూటర్స్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని, వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు డాక్టర్ భరణినాథ్‌రెడ్డి 98851 25771, నరేంద్ర బాబు 77029 17803, డాక్టర్ భీమ మోహనరావు 97044 25888 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

శ్రీవారి దర్శనం
టోకెన్ లేని భక్తులకు 24గంటలు

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సెలవుదినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. శ్రీవారి దర్శనం కోసం ఆదివారం అన్ని కంపార్ట్మెంట్లు నిండిపోయి క్యూ లైన్ లో భక్తులు వేచి చూస్తున్నారు. దీంతో టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి 5 గంటల సమయం, రూ.300 ప్రత్యేక దర్శనానికి మూడు గంటల సమయం పడుతుంది. వారాంతం కావడంతో శని, ఆదివారాల్లో రద్దీ నెలకొంది. మరోవైపు బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో తిరుమలలో ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

క్రీడా మైదానానికి నూతన వసతులు



ప్రజాశక్తి- నగరి: ఖేలో ఇండియా ద్వారా నగరి పట్టణంలోని కేవీకే మైదానానికి అదనపు వసతులు రానున్నాయి. మంత్రి ఆర్కేరోజా ఆదేశాల మేరకు విజయవాడ, హైదరాబాద్ నుంచి క్రీడాశాఖకు సంబంధిత ఉన్నత అధికారులు కేవీకే మైదానానికి విచ్చేశారు. ఇక్కడ ఏర్పాటు చేయనున్న వసతులకు అనుగుణంగా స్థలసర్వే చేయడంతో పాటు మైదాన అభివద్ధికి అవసరమైన వసతులపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా నగరిలోని కేవీకే మైదానాన్ని పరిశీలించిన శాప్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.విజయసాగర్ మాట్లాడుతూ క్రికెట్‌కు రెండు నెట్ ప్రాక్టీస్ కోర్టులు, క్రికెట్ గ్రౌండ్‌కు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు బ్యాట్మింటన్‌కు ఉడన్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్టు దానికి ఫ్లడ్ లైట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశీలనకు విచ్చేసిన వారిలో సైట్ ఇంజనీర్ ఫిరోజ్, డీఎస్‌డీవో బాలాజీ, కేవీకే కోచ్ బాబు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ భరత్‌కు

టిడిపి దళిత నాయకుడి సవాల్

ప్రజాశక్తి- కుప్పం: మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో మూడు సెగ్మెంట్స్ ఉన్నాయని, ఏ సెగ్మెంట్ లోనైనా రాజీనామా చేసి తనపై గెలవాలని కుప్పం టిడిపి దళిత నాయకుడు కన్నన్ ఎమ్మెల్సీ భరత్‌కు సవాల్ విసిరారు. కుప్పంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం రిలే నిరాహార దీక్ష కుప్పం నియోజకవర్గం టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో దళిత నాయకుడైన కన్నన్ మాట్లాడుతూ 2005 సంవత్సరం నుండి ప్రతి దళితవాడల్లో దళిత యువకుల 'సేవాసమితి ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత తమకుందన్నారు. ప్రతి దళిత గ్రామంలోనూ సంఘనాయకులు ఉన్నారని వారిని ఐక్యమత్యం చేసి చంద్రబాబు నాయుడికి కుప్పం నియోజకవర్గంలో దళితులంతా చంద్రబాబు నాయుడు వెంట ఉన్నారని నిరూపిస్తానని పేర్కొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన థామస్



ప్రజాశక్తి- వెదురుకుప్పం: టికెఎం పురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త భాస్కర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపడంతో తిరుపతిలోని రమాదేవి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వి.ఎం.థామస్ ఆదివారం రమాదేవి హాస్పిటల్‌కి వెళ్లి భాస్కర్‌ను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట భీమినేని చిట్టిబాబు నాయుడు, మోహన్ మురళి, గుండయ్య, గాలి బాబునాయుడు, కిషన్ చంద, కుప్పయ్య, సుధాకర్, దాము, సిద్ధయ్యశెట్టి ఉన్నారు.

శ్రీనివాసాచారికి సేవారత్న బిరుదు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పురోహితంలో 'సేవారత్న అభివృద్ధికి బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లికి చెందిన దండపాణిం ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీనివాసాచార్యులు ఎంపికైనట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వకర్మ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 'సేవారత్న బిరుదు అందుకున్నట్లు ఆయన తెలిపారు. శ్రీనివాసాచార్యులు పురోహిత 'సేవారత్న బిరుదు, స్వర్ణ నంది జాతీయ పురస్కారంకు ఎంపిక చేసినట్లు తెలిపారు. సేవా ట్రస్టు మంచివరం శాంతి శంకర్, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ టీచర్స్ ఫెడరేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- పలమనేరు: వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ పలమనేరు డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక అయ్యింది. ఆదివారం స్థానిక టీచర్స్, పెన్షనర్ల సర్వీస్ సెంటర్‌లో జరిగిన కార్యవర్గం సమావేశంలో కమిటీని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ సలహాదారు ఎన్.సోమ చంద్రారెడ్డి, కోశాధికారి ఏఆర్.కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.పుష్పావతి, డివిజన్ అధ్యక్షులుగా పి.పట్టాభి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా పిఎఫ్.రోషన్ ఆలీఖాన్, ఉపాధ్యక్షులుగా వివిఎస్.రమేష్‌బాబు, కె.గిరిధరమూర్తి, కోశాధికారిగా పి.రమేష్ కార్యదర్శిలుగా ఎ.సుబ్రహ్మణ్యం, యు.సదాశివ వడయార్, కార్యవర్గం సభ్యులుగా కెవెన్.రెడ్డిశంకర్, ఎస్.మహేశ్వర రావు, బి.సుశీలమ్మ, పి.సుమలతలు ఎంపికయ్యారు. వారు మాట్లాడుతూ టీచర్స్ సమస్యలతో పాటు, జీతాల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కషి చేస్తామన్నారు.

మహిళ అదృశ్యం



ప్రజాశక్తి- రొంపిచెర్ల: అన్నమయ్య జిల్లా కెవి.పల్లి మండలం కొమ్మేపల్లెకు చెందిన వినోద్ కుమార్ భార్య అనూష రొంపిచర్ల మండలం చిచ్చిలివారిపల్లిలో అదృశ్యమైందని రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు అందింది. కొమ్మేపల్లెకు చెందిన వినోద్ కుమార్, అనూష ఇద్దరూ బెంగళూరులో కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే రొంపిచెర్ల మండలం చిచ్చిలివారిపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లిలో ఉన్న అనూష చెల్లెలు అనిత ఇంటికి ఈనెల 3న భార్యభర్తలు, ఇద్దరు పిల్లలతో వచ్చారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి తన భార్య కనపడలేదని తెలిపారు. బంధువుల ఇల్లు గాలించిన కనపడలేదని తెలిపారు. తన భార్య అదృశ్యం వెనుక జిల్లేడుమంద కురవపల్లెకు చెందిన శంకర్ హస్తం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కష్ణయ్య తెలిపారు.

'సంతాన సాఫల్యత కత్రిమ మేధస్సు' పై వర్క్‌షాప్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎస్ వి వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థుల భవనంలో సంతాన సాఫల్యత లో కత్రిమ మేదస్సు పాత్ర పై చర్చ, సంతాన సాఫల్యత అల్ట్రాసౌండ్ వినియోగం పై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఆదివారం జరిగిన . ఈ వర్క్ షాప్ ను ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్. ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చెన్నై నుంచి వచ్చిన ఎస్సార్.ఎం.సి.మెడికల్ కాలేజ్ ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ సంజీవరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సంతాన సాఫల్యత లో కత్రిమ మేధస్సు అనే అంశం మీద చర్చ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క మెలకువలు పీజీ వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని రాబోవు రోజుల్లో ఇంటిలిజెంట్ ఆర్టిఫిషియల్ అనే టెక్నాలజీని ఉపయోగించుకుని వైద్యంలో పెను మార్పులను ఆయన తెలిపారు. అదేవిధంగా సంతాన సాఫల్యత అల్ట్రాసౌండ్ వినియోగము ఉపయోగించు పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. ఇలాంటి వర్క్ షాప్ వల్ల పీజీ వైద్య విద్యార్థులకు, మీ అనుభవాలు మెలకువలు తెలుసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఎంతో దోహదపడుతుందని డాక్టర్ పార్థసార రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఎస్వీ వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత సుబ్రహ్మణ్యం, రుయా ఆసుపత్రి పూర్వ సూపరిటెండెంట్ డాక్టర్ భారతి, అంకుర ఆసుపత్రి డాక్టర్ జి లతా, ప్రసూతి వైద్యశాల విభాగాధిపతి డాక్టర్ ప్రమీల దేవి, సెక్రటరీ ఉమాదేవి, వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

సోకసంద్రంలో కొల్లాగుంట దళితవాడ

రాజ మతితో విలపిస్తున్న భార్య, ఐదుగురు కుమార్తెలు

ప్రజాశక్తి - కార్వేటినగరం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని కొల్లగుంట గ్రామ సమీపంలో పడిపేటమ్మ ఆలయం వద్ద చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ దస్తగిరి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొల్లాగుంట గ్రామానికి చెందిన రాజ(51) అదే గ్రామానికి చెందిన తమ సమీప బంధువు చంద్రతో కలసి ద్విచక్రవాహనంలో ఇంటి నుంచి తమ సిమెంట్ బ్రిగ్స్ ఫ్యాక్టరీ వద్దకు వెళుతున్న తరుణంలో నగరి నుంచి చిత్తూరుకు వెళ్లుతున్న హెూండా కారు అతివేగంగా దూసుకొచ్చి స్కూటర్‌పై వెళుతున్న వారిని పడివేటమ్మ ఆలయం వద్ద ఢీ కొనడంతో స్కూటర్ నడుపుతున్న రాజాను సుమారు వంద అడుగుల దూరం వరకు లాకెళ్లడంతో రాజ తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న బెంగళూరుకు చెందిన భతర్ కుమార్ ఢీకొనందంతో అతనికీ కాలుకు తీవ్రగాయాలైందని తెలిపారు. దీంతో రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే తీవ్రంగా గాయపడిన బాబును కూడా చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించామన్నారు. కారు డ్రైవర్ నగరి మండలం సంక్రాంకవ్వం పంచాయతీ సోమనాథపురం గ్రామానికి చెందిన శేఖర్ కుమారుడు హరిగా గుర్తించినట్లు తెలిపారు. మృతిని భార్య మీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దస్తగిరి పేర్కొన్నారు.



కారు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందిన రాజ

సోకసంద్రంగా మారిన కొల్లాగుంట దళితవాడ

కొల్లాగుంట దళితవాడకు చెందిన రాజ చాలా పేద కుటుంబానికి చెందిన వాడు. ఆయనకు 5 మంది ఆడపిల్లులు, వారిలో ఒక్కరికి మాత్రమే వివాహం చేశాడు. మిగిలిన పిల్లలు చదువుకుంటున్నారు. జీవనాధారం కోసం అప్పుచేసి సిమెంట్ బ్రిగ్స్ తయారీ పెట్టుకొన్ని పిల్లలను పోషిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో రాజు మృతి చెందడంతో భార్య, 5మంది పిల్లలు గుండెలవిసేలా విలపించారు. అది చూసి కంటి తడిపెట్టనివారులేరు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎస్ఆర్ పురం: ద్విచక్ర వాహనాన్ని ఈచర్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... ఎస్ఆర్.పురం మండలం కోటార్లపల్లి గ్రామానికి సదాశివశెట్టి (63) తన సొంత పని నిమిత్తం పుత్తూరుకు వెళ్లడానికి పుల్లూరు క్రాస్‌కు చేరుకున్నారు. అక్కడ నుండి వేణుగోపాలపురం గ్రామానికి చెందిన శీనురెడ్డితో కలిసి ద్విచక్రవాహనంలో వెనుక కూర్చొని పుత్తూరుకు బయలుదేరారు. చిత్తూరు నుంచి పల్లిపెట్టు వైపు వస్తున్న ఐచర్ వాహనం చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారి దిగుముద్దికుప్పం వద్ద ద్విచక్రవాహనాన్ని వెనుక వైపు ఢీకొనడంతో సదాశివశెట్టి రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయం కావడంతో శీనురెడ్డి స్వల్పంగా గాయపడ్డాడు. వీరి ఇద్దరినీ 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సదాశివ శెట్టిని తిరుపతి ఆసుపత్రి తరలిస్తూ ఉండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సదాశివరెడ్డి కుమారుడు వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్షావలి తెలిపారు.

వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు




ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : చిత్తూరు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా డివిఎస్ మనీని రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు నియమించారు. ఆదివారం చిత్తూరు నగరంలోని గిరింపేట గాయత్రీ నగర్‌లో వడ్డెర సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్డప్ప, కోశాధికారిగా గుర్రప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రగిరి చక్రవర్తి, జిల్లా అధికార ప్రతినిధిగా మునెప్ప, యువత అధ్యక్షులుగా చిరంజీవి, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కుమారీని నియమించినట్లు తెలిపారు. వడ్డరులకు ఎక్కడ ఏసమస్య వచ్చినా సంఘం అండగా నిలబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు అందేలా సంఘం కషి చేస్తుందన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు డీవీఎస్ మనీ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పోరాటం చేసి తొలిసారి జిల్లాలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లపు కష్ణారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా గౌరవాధ్యక్షులు మల్లకుప్పం శేఖర్, జిల్లా డైరెక్టర్లు మొగిలేశ్వర్, మనోరన్న, పెద్దన్న పాల్గొన్నారు.

రాజకీయ మార్పు కోసమే బిసివై పార్టీ ఆవిర్భావం


వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాజకీయ మార్పు కోసమే భారత చైతన్య యోజన పార్టీ ఆవిర్భావం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. ఆదివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకుంటూ అవినీతి రౌడీ రాజకీయాలు చేస్తోందని, మేధావులు ప్రజల ఆకాంక్ష మేరకు రాజకీయ మార్పు కోసం బిసివై పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జిల్లాపై పట్టు ఉన్న సీకే.బాబు లాంటి నాయకులు పార్టీలోకి వస్తే పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, తనయుడు సాయికష్ణ రెడ్డి, సతీమణి సికె లావణ్య పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామచంద్ర యాదవ్

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. శంకర నేత్రాలయ డాక్టర్ మురళిక్రిష్ణ కంటి సమస్యలన్న 89మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 53 మందికి మందులు, మాత్రలను అందించారు. అలాగే 36 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. వీరికి చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేసి తీసుకువచ్చి వారి గ్రామంలో చేర్చుతామని తెలిపారు. మండలంలో ప్రతి రెండో ఆదివారం జరిగిఏ ఉచిత కంటి వైద్యశిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, చంద్ర, చిన్నప్ప, శివయ్యనాయుడు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్‌కి 35 మంది

బంగారుపాళ్యం: ఉచిత కంటి ఆపరేషన్‌కు 35 మంది ఎంపికైనట్లు చెంగల్రాయ నాయుడు ట్రస్ట్ ఛైర్మన్ వెంకటేశ్వర చౌదరి తెలిపారు. ఆదివారం మాజీ ఎంపీ చెంగల్రాయ నాయుడు చిల్డ్రన్స్ పార్కులో ఉచిత కంటీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఎన్‌పి.వెంకటేశ్వర చౌదరి మాట్లాడుతూ ఈ వైద్యశిబిరానికి 102 మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 35 మందికి కంటి సమస్యలు గుర్తించామని వారికి తిరుపతిలోని శ్రీఅరవింద్ వెంకటేశ్వర కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నటుల తెలిపారు. వీరికి రానుపోను బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. అరవింద్ ఆసుపత్రి వైద్యులు ఎన్నార్ఐ ఎన్‌పి.వినయ్, ఎన్‌పి.ప్రసుమ, ఎన్‌పి. ధరణి నాయుడు, బీసీ.రవీందర్ నాయుడు, జగదీశ్వర్ నాయుడు, అభి, డాక్టర్ శ్రీఅనుజ పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టళ్లలో

మోటార్లు మరమ్మతు

ప్రజాశక్తి- తొట్టంబేడు: తొట్టంబేడు మండల కేంద్రంలోని శ్రీ ధర్మరాజుల స్వామి గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్ 1,2 లో తాగునీటి మోటార్లు మరమ్మతులకు గురి కావడంతో తాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. దీంతో హాస్టల్స్ వార్డెన్ తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి దష్టికి తీసుకుపోవడంతో ఆమె స్పందించి వెంటనే తొట్టంబేడు సర్పంచ్ సుబ్బయ్య కు మోటార్లు మరమ్మత్తు పనులు చేయించాల్సిందిగా సూచించారు. దీంతో సర్పంచ్ సుబ్బయ్య హాస్టల్స్ లో తాగునీటి మోటార్లను బాగు చేయించే పనులును ఆదివారం ప్రారంభించారు. మోటార్లు మరమ్మత్తు పనులు పూర్తి చేసే లోపు హాస్టల్స్ లోని బాలికలకు నీటికి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన సర్పంచ్ ను హాస్టల్ వార్డెన్ విద్యార్థులు అభినందించారు.

ఆంగ్లభాష పై ప్రావీణ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విద్యార్థులు పోటీ ప్రపంచంలో తమ లక్ష్యాలను చేరుకోవడంలో ఆంగ్ల భాష పై పట్టు ఆవశ్యకతను తెలుసుకొని ముందడుగులు వేయడానికి కాన్ఫ్లుయన్స్ పేరుతో పలు పోటీలను నిర్వహిస్తున్నామని ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు విశ్వనాథరెడ్డి, గిరిధర్ తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం రోడ్డులో గల ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం బీకాం, బీఎస్సీ, బిబిఏ, బీసీ విద్యార్థులకు ఆంగ్ల భాష సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం కోసం టాక్ ది టాక్, లిజన్ అప్, ఫిక్షన్ డిక్షన్, ఇన్క్ క్రాఫ్ట్ తదితర పోటీలను నిర్వహించామన్నారు. లిజన్ అప్ లో ప్రతిభ-బీకాం, నిఖిత-బిబిఏ, టాక్ ది టాక్ లో పూజశ్రీ-బీబీఏ, కె.పవన్-బీకాం, ఫిక్షన్ డిక్షన్ లో శారాన్ హనీ-బీఎస్సీ, క్రిష-బీబీఏ, ఇంక క్రాఫ్ట్ లో లలిత- బీసీఏ, దేవిశ్రీయ-బీసీఏ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు, నాధముని, పార్థసారథి, ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపకురాలు గ్రేస్ వినీల, అమ్మాజీ, వసుంధర, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

వర్సిటీ అభివృద్ధిలో

పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - క్యాంపస్: ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానిక్ ఇంజనీరింగ్ విభాగంలో పూర్వ విద్యార్థి రాచమల్లు ఫ్లోరింగ్స్ చైర్మన్ రాచమల్ల శివప్రసాద్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఆధునీకరించబడిన మెకానికల్ ఇంజనీరింగ్ నూతన వర్క్‌షాపును ఆదివారం విసి ఆచార్య కె.రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య కె.రాజారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వర్సిటీలోని వివిధ విభాగాలలో వారి యొక్క చేయూతనందించి వర్సిటీ అభివద్ధికి బాటలు వేస్తున్న వారిని కొనియాడారు. పూర్వ విద్యార్థులు వర్సిటీకి తమ వంతు సాయం చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో నూతన వర్క్ షాప్ కు ఆర్థిక సహకారం అందించిన దాత రాజమల్లు శివప్రసాద్ రెడ్డి సహకారం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండి గోపాల్ రెడ్డి, అమర్ రాజా మాజీ జిఎం దామోదర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ వి ఎస్ సత్యనారాయణ, ఆచార్య దామోదర్ రెడ్డి, ఆచార్య భాను, ఆచార్య దివాకర్ రెడ్డి, ప్రాజెక్టు నిర్వాహకులు ఆచార్య అరుణ, అధ్యాపకులు ఆచార్య హేమ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి

ఆలయ కుంభాభిషేకం

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి కరకంఠాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనారాయణస్వామి, శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తుల ఆలయ మహాకుంభాభిషేక వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో వేదపారాయణం ప్రారంభించారు. పెద్దఎత్తున యాగపూజలు నిర్వహించి గోపూజ, నాడీ సంధానం, ప్రాణప్రతిష్ట, పూర్ణాహుతి, కలశపూజలు నిర్వహించారు. కుంభాభిషేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కతిక వ్యవహారాలు, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా భర్త సెల్వమణితో కలిసి భక్తిశ్రద్ధలతో కుంభాభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. యాగపూజలు చేసి సిద్ధం చేసిన శిఖర కలశ కుంభాభిషేక జలాన్ని తలపై ఎత్తుకొని ఆలయ ప్రదక్షిణం చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సంప్రదాయబద్ధంగా శిఖర కలశానికి అభిషేకం చేశారు. ఆమె వెంట రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కేసెల్వమణి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలన్, కౌన్సిలర్లు మురుగ, దయానిధి, ఇంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు ఎల్లపురెడ్డి, తనికాచలం పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించే పవిత్రోత్సవాలకు ఆదివారం అంగరంగ వైభవంగా అంకురార్పణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈసందర్భంగా స్వామివారిని వేకువ జామున సుప్రభాతసేవతో మేల్కొలి నిత్యంకైంకర్యాలను నిర్వహించారు. ఉభయ దేవేరులతోపాటు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు తసర్వదర్శనం. భాగ్యం కల్పించారు. సాయంత్రం అంకురార్పణకు ముందు పవిత్రమైన పుట్టమట్టితో మేదినీ దేవిని ప్రతిష్ఠించి అమ్మవారికి పట్టువస్త్ర సుగందపుష్పాలతో సుందరంగా అలంకరించి వేద పండితులు వేద మంత్రాల నడుమ అత్యంత వైభవంగా పూజలు, పుణ్యహవచన చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న,సూపర్డెంట్ రమేష్ కుమార్, అధికారి సురేష్ కుమార్ వేదపండితులు దాసరి, గోపాల స్వామి, పలువురు ఉన్నారు.

ప్రత్యేక పూజలో విజయానందరెడ్డి



ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: మండలంలోని కటికపల్లి గ్రామపంచాయతీ కటికపల్లి గ్రామంలో శ్రీకష్ణాష్టమి సందర్భంగా గ్రామదేవత రాధారుక్మిణి సమేత శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ ఎంసి.విజయానంద రెడ్డికి ఆలయ సాంప్రదాయ మర్యాదలతో పూర్ణకుంభముతో స్వాగతం పలికి గజమాలతో శాలువాలతో సన్మానించారు. ఎస్ఆర్ పురం జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ జనార్ధన్, కటికపల్లి ఎంపీటీసీ చంద్రయ్య నాయుడు, కటీపల సర్పంచ్ మార్కొండయ్య, ప్రెసిడెంట్ మణీ, కొత్తపల్లిమిట్ట సూరిరెడ్డి, మాజీ వాటర్‌షెడ్ చైర్మన్ గుణశేఖర్ నాయుడు మాజీ సర్పంచ్ మణి తదితరులు పాల్గొన్నారు.

గురువులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్క రించుకుని గురు పూజోత్సవం సందర్భంగా గురువు లను ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గురువులను సన్మానించడం తమ సంస్థకు ఆనవాయితీ, గౌరవం అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీ చైతన్య స్కూలు ఆడిటోరియంలో వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఎనిమిది మంది గురువులను గజమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రోహిణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ పాస్ట్ ప్రసిడెంట్ స్నేహలత రెడ్డి , ప్రసిడెంట్ విష్ణు వందన ,సెక్రెటరీ శశిరేఖ , ఆంధ్ర మహిళా మండలి ప్రసిడెంట్ జమున, ప్రగతి సేవా ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాకాటి రామ్మోహన్ రావు, ఐటిఐ ప్రభాకర్, ప్రజేంద్ర రెడ్డి, గ్రానైట్ ప్రభాకర్, ప్రభాకర్, కుమార్ నాయుడు, వాకాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

డాక్టర్ తులసికి

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డా. పి.తవితా తులసి, సురా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును విశాఖపట్నం సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. సామాజిక సేవకి ఈ అవార్డును గూడూరు మహాలక్ష్మి స్పెక్ట్ పౌండెర్, స్పెక్ట్స బృందం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు తో పాటు 5వేల రూపాయల పారితోషికం అందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పుస్కారాలు ఎంతో మందికి ఆదర్శం కావాలని కొనియాడారు. ఈ సందర్భంగా వర్సిటీ విసి, రిజిస్ట్రార్ ఆమెకు అభినందనలు తెలిపారు.



రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కేసు నమోదు

ప్రజాశక్తి - వెదురుకుప్పం: రెండు ఇసుక ట్రాక్టర్లును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వెదురుకుప్పం ఎస్సై రమేష్ బాబు ఆదివారం మీడియాకు తెలిపారు ఎస్ఐ తెలిపి వివరాల మేరకు.. ఉదయం పచ్చికపల్లం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరుపతి రూరల్ మండలం, దుర్గసముద్రం గ్రామం, చెందిన ఇద్దరు వ్యక్తులు ఇ.కార్తిక్ (25), కె.దేవకుమార్ (29) రామచంద్రాపురం మండలం సమీపంలో స్వర్ణముఖి నది నుండి ఇసుకను అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో రెండు ట్రాక్టర్‌లను సీజ్‌చ ఏసి వెదురుకుప్పం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

